క్లుప్తంగా

నేడు ప్రజాభిప్రాయ సేకరణ

పీసీపల్లి: మండలంలోని ముద్దపాడు పంచాయతీలో ఉన్న బ్లాక్ గ్రానైట్‌కు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణలో శుక్రవారం జేసీ అభిషిక్త్‌కిశోర్ పాల్గొనట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు పరిసర ప్రాంత భూ యజమానులు, గ్రామ ప్రజలు పాల్గొనాలని కోరారు.

మర్రిపూడి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా సింగారావు

మర్రిపూడి: మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పోకూరి సింగారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి జవాబీదారితనంతో పనిచేయాలని సూచించారు. డీటీ జగదీష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం



స్వామి విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

సీఎస్‌పురం: మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో గురువారం హోమం పూజలు వైభవంగా నిర్వహించారు. నారాయణ స్వామి ఆలయం ప్రాంగణంలో స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముదుమాల నారాయణరెడ్డిలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి సౌకర్యాలు కల్పించి పర్యవేక్షించారు. స్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పాల్గొని పూజలు చేశారు.

ఎల్లమ్మ ఆలయానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్, మాజీ వైస్ ఎంపీపీ

పామూరు: మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో పూనాటి పెద పుల్లయ్య, రత్తమ్మల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ దేవత ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు భూమిపూజ చేశారు. పూనాటి ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వి.అనంతరావు, పలువురు పాల్గొన్నారు.

ఘర్షణలో ఒకరు మృతి

● పోలీసులు తీరు పై అనుమానం



మృతుడు మల్లినేని అంజయ్య

వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఇద్దరి మధ్య జరిగిన వివాదంలో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన గురువారం ఉదయం 9.30 గంటలకు చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు పాత కక్షల నేపథ్యంలో మృతుడు మల్లినేని అంజయ్య(59)కు మరో వ్యక్తికి వాదోపవాదాలు జరిగి నెట్టుకోవడంతో అంజయ్య కింద పడినట్లు తెలిసింది. కొద్ది సేపటికే ఆయన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వలేటివారిపాలెం ఎస్సై సుదర్శనన్ యాదవ్, సీఐ సుబ్బారావు ఘటన స్థలానికి వెళ్లినట్లు తెలిసింది. అయితే ఘటన ఉదయం జరిగినా రాత్రి 8 గంటల వరకు పోలీసులు కేసు వివరాలను మీడియాకు వెల్లడించలేదు. దీంతో పోలీసుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

● ఇద్దరికి గాయాలు



డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

ఉలవపాడు: ప్రమాదవశాత్తు డివైడర్‌ను లారీ ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. జాతీయరహదారిపై ఉలవపాడు దక్షిణ బైపాస్ వద్ద గురువారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు నుంచి తిరుపతికి పౌడర్ లోడుతో వెళుతున్న లారీ నిద్రమత్తులో డివైడర్‌ను ఢీ కొట్టారు. లారీ నడుపుతున్న డ్రైవర్ సుధాకర్, క్లీనర్ రసూల్‌లకు గాయాలయ్యాయి. రసూల్‌ను ఉలవపాడు సీహెచ్‌సీ వైద్యశాలకు తరలించగా సుధాకర్‌ను ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు



ప్రగతి విద్యార్థులతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



కనిగిరిలో జాతీయ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే బుర్రా



టంగుటూరులో జెండా వందనం చేస్తున్న వరికూటి ఆశోక్‌బాబు

కనిగిరి రూరల్: మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్య్ర ఫలాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. 74వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైఎస్సార్ భవన్‌లో, ప్రభుత్వ ఆస్పత్రి, తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీసుల్లో జాతీయ జెండాలను ఎమ్మెల్యే బుర్రా ఆవిష్కరించారు. తొలుత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందచేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వార లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదే నన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వెస్ చైర్మన్‌లు పులిశాంతి గోవర్ధన్, మాణిక్యరావు, ఎంపీపీ డి.ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురళీ, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.సుజాతరెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జునరావు, తహసీల్దార్ పుల్లారావు, కమిషనర్ నారాయణరావు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ప్రగతి స్కూల్ విద్యార్థులు నిర్వహించిన గణతంత్ర ర్యాలీలో ఎమ్మెల్యే బుర్రా, చైర్మన్ గఫార్ పాల్గొని, జాతీయ నాయకుల వేషాధారణ ధరించిన విద్యార్థులతో కలిసి నడిచారు. కనిగిరి మార్కెట్ యార్డులో, బోధి ధర్మ స్కూలులో ఏఎంసీ చైర్మన్ వై సరితారెడ్డి జాతీయ జెండానుఎగురవేశారు. కేటీఆర్ స్కూల్‌లో జెండాను చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, కరస్పాండెంట్ రఘురామిరెడ్డిలు ఆవిష్కరించారు. పాఠశాలలోని సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.



జెండా ఆవిష్కరణలో జడ్జి భరత్ చంద్ర



మర్రిపూడిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



పొన్నలూరులో జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ రత్నజ్యోతి

పామూరు: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగానిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వి.శ్రీనివాసులు, ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సురేష్‌యాదవ్, హైస్కూల్ ఎంఈఓ రవీంద్రనాథ్ జెండా ఎగురవేశారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్.రషీద్, కోఆప్షన్ సభ్యుడు నాయబ్‌రసూల్, పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్ చాంద్‌బాషా, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జె.గోవిందయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఆకుపాటి వెంకటేష్, షేక్.అబ్దుల్, నాయబ్‌రసూల్, జి.వెంకటేశ్వరరెడ్డి, ఎం రామసుబ్బారెడ్డి, చెనికల శ్రీను, షేక్.జమీలా, శ్రీరాం శ్రీను, ఏబు, రవికిరణ్‌శర్మ, పి.రమేష్, సిద్ధయ్య పాల్గొన్నారు.

సీఎస్‌పురం: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఈశ్వరమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఏ బాలకిషోర్, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ జె.ప్రసాదరావు, పోలీస్ స్టేషన్ వద్ద పి.అనీల్ కుమార్, పీహెచ్‌సీ వద్ద ప్రాథమిక వైద్యాధికారి మురళి, కేజీబీవీలో ప్రిన్స్‌పాల్ కె సజన, కదిరి బాబూరావు వ్యవసాయ ఉద్యానవన కళాశాల వద్ద సెక్రటరీ కదిరి పార్థసారథిలు జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైఎస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డి, షేక్ ఖాదర్‌బీ బుజ్జి, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యూత్ అధ్యక్షుడు అటేలయ్య, ఎంపీటీసీలు, తదితర నాయకులు, ఎంపిటీసీ లు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీల్దార్, ఐసీడీఎస్, ఎమ్మార్సీ, వ్యవసాయ, పోలీస్ స్టేషన్, జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయం, పశువైద్యశాల, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అన్ని సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ టి.సురేష్‌బాబు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ పాల్లా సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ ఏఓ మహబూబ్ బాషా, ఎంఈఓ దాసు ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు యెలికె రమణయ్య, కె వెంకట్రామయ్య, మేడం ఆదిరెడ్డి, వీఆర్ఓ జెంజిమెన్, పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ టి.సురేష్‌బాబు, ఎంఈఓ దాసు ప్రసాద్, సూపర్‌వైజర్ పార్వతి, వీఆర్ఓ బెంజిమెన్, టీటీఏ నాయకులు లక్ష్మీనారాయణ, దళిత నాయకులు టి నాని తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: గణతంత్ర వేడుకల సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాయం సావిత్రి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్, ఎమ్మార్సీలో ఎంఈఓ, సొసైటీ బ్యాంక్‌లో సింగిల్ విండో అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులరెడ్డిలు జెండా వందనం చేశారు. ఎంపీడీఓ క్రిష్టారావు, తహసీల్దార్ ఎస్ హరిబాబులు గణ తంత్ర దినోత్సవ వేడకలు ప్రత్యేకతను గురించి వివరించారు. అనంతరం పాదువు గ్రూపు సభ్యులకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసలురెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మండల మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబీ, సర్పంచ్ కత్తి రాజారావు ఎంఈఓ జి.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జఘన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం, ఒకేరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు జెండా వందనం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగేశ్వరరావు, పశు వైద్య డాక్టర్ పేరయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్యలక్ష్మిలు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు నాయకులతో కలిసి జెండా ఎగర వేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చిరంజీవి, సిబ్బంది, పొగాకు వేలం కేంద్రంలో ఏఎస్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అజిత, పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఖాదర్‌బాషా జాతీయజెండాను ఎగురవేశారు. భాష్యం స్కూల్లో తహసీల్దార్ చిరంజీవి జెండా ఎగరవేశారు. ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, హెచ్‌ఎం జయలక్ష్మి పాల్గొన్నారు.

కొండపి: మండంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో 74వ గణతంత్ర దిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సింగారావు, కొండపి టుబాకో బోర్డులో వేలం కేంద్రం అధికారి రామారావు చేతుల మీదుగా జాతీయ జెండా ఎగరవేశారు.

సింగరాయకొండ: కొండపి నియోజవకర్గంలో గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ ఉష, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ దాచేపల్లి రంగనాథ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా జాతీయ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలోని నాలుగు గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ తాటిపర్తి వనజ పాల్గొని జెండా వందనం చేశారు. పారిశుధ్య కార్మికులకు యూనిఫాంలు, శానిటరీ మెటీరియల్ అందజేశారు. పంచాయతీరాజ్ ఏఈ కోట శ్రీహరి, కార్యదర్శి శరత్ పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.రామకృష్ణ జెండా ఎగురవేశారు. ఎంపీపీ బెల్లం నిర్మల, జెడ్పీటీసీ మాతంగి చంద్రలీల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ నయీం, ఎమ్మార్సీలో ఎంఈఓ బి.నాగేంద్రవదన్ జెండా ఆవిష్కరించారు.

పొన్నలూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శైలేంద్రకుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంఆర్‌సీలో ఎంఈఓ రవి చంద్రబాబు, జెడ్పీ పాఠశాల్లో హెచ్‌ఎం బి.వెంకట్రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై డి.రాజారావు జాతీయ జెండాను ఎగురవేశారు. పొన్నలూరు జెడ్పీ పాఠశాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాత కేశినేని వెంకటేశ్వర్లు బహుమతులు సమకూర్చగా జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జగదీష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పి.అంకమ్మరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ సీహెచ్ వెంకటేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ మాకినేని సుధారాణి వెంకట్రావు, విద్యుత్ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి, సచివాలయంలో సర్పంచ్ భాస్కర్, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జండాను ఎగురవేశారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణలతో అలరించారు.

కనిగిరి రూరల్: గణతంత్ర్య దినోత్సవ వేడుకలను కనిగిరి కోర్టులో గురువారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి జూనియర్ సివిల్ జడ్జీ కే భరత్ చంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రజాస్వామ్యం ఎంతో గొప్పదని చెప్పుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, న్యాయవాదులు, పోలీసులు, పారాలీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



కేటీఆర్ స్కూల్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



పామూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ



సీఎస్‌పురంలో వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



వెలిగండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



హెచ్‌ఎంపాడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి



పీసీపల్లిలో జెండా వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పొన్నలూరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ



సింగరాయకొండలో పారిశుధ్య సిబ్బందికి యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్ వనజ



భాష్యం స్కూల్లో రిపబ్లిక్ డే వేడుకల్లో తహసీల్దార్ చిరంజీవి, ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా



కొండపిలో జెండా ఎగరవేస్తున్న తహసీల్దార్ సింగారావు



జరుగుమల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ బెల్లం నిర్మల

ఉత్తమ సేవలకు అవార్డులు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కనిగిరి వీఆర్‌ఓ బసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పీడీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కనిగిరి వెలుగు సీసీ మహబూబ్ బాషా , పీసీపల్లి వ్యవసాయాధికారి జి.వెంకటస్వామి, పామూరు పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మనందరెడ్డి, వెలిగండ్ల ఎంపీడీఓ టి.సుకుమార్, కొండపి ఎంపీడీఓ బప్మాయ్య, ఉత్తమ అవార్డు అందుకుంటున్న ప్రియ, కలెక్టర్ నుంచి ప్రశంసపత్రం అందుకుంటున్న కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఏఓ కేవీ శేషారెడ్డి, సింగరాయకొండ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్

వివాహ వేడుకలో ప్రముఖులు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజరెడ్డిల రెండో కుమార్తె సాయి శివాని వివాహ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ హాజరయ్యారు. ఈ నెల 27వ తేదీ శుక్రవారం నెల్లూరులో వివాహ వేడుకలు జరగనుండగా గురువారం జరిగిన నలుగు వేడుకల్లో పాల్గొని పెండ్లి కుమార్తె సాయిశివానీని ఆశీర్వదించారు. తొలుత వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు టంగుటూరు టోల్ ప్లాజా వద్ద సజ్జల రామకృష్ణారెడ్డికి స్వాగతం పలికి సింగరాయకొండ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర లెథర్ కార్పొరేషన్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, డీపీఓ నారాయణరెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ తన్నీరు ధర్మరాజు, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తాటిపర్తి చంద్రశేఖర్, దేవిసీఫుడ్స్ మేనేజర్ గిరి పాల్గొన్నారు.



పెళ్లికుమార్తె సాయిశివానీని ఆశీర్వదిస్తున్న సజ్జల, మాగుంట, వరికూటి తదితరులు

రెండు కార్లు ఢీ



బోల్తా పడిన కారు

టంగుటూరు: ఎదురెదురుగా వస్తున్న రెండు కారులు ఢీకొనగా ఒక కారు బోల్తా పడింది. ఈ సంఘటన మండలంలోని జమ్ములపాలెం సమీపంలో గురువారం జరిగింది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు..జరుగుమల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీధర్ ఒంగోలు నుంచి వెన్నూరు వెళుతుండగా మార్గమధ్యంలో జమ్ములపాలెం సమీపంలో ఉప్పలపాడు గ్రామానికి చెందిన వారి కారు ఎదురుగా వచ్చి ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడింది. డాక్టర్ శ్రీధర్ కారు ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది.